## ప్రోత్సాహక పథకం సద్వినియోగం చేసుకోండి

రెబ్బెన : బహుమతులు అందిస్తున్న ఏరియా జీఎం శ్రీనివాస్

రెబ్బెన, ఫిబ్రవరి 4: ఉద్యోగుల్లో ఉత్సాహం నింపి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించడం కోసం సింగరేణి సంస్థ ప్రత్యేక ప్రోత్సాహక పథకం ప్రవేశ పెట్టిందని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ స్పష్టం చేశారు. బెల్లం పల్లి ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీలో మంగళవారం ప్రత్యేక ప్రోత్సాహక పథకంపై ఉద్యోగులకు అవగాహన కల్పించి, షావల్, డంపర్ ఆపరేటర్లకు బహుమతులు అందించారు. పీవో మచ్చగిరి నరేందర్, ఇన్‌చార్జి ప్రాజెక్టు ఇంజినీర్ నరేశ్, మేనేజర్ శంకర్, సేఫ్టీ అఫీసర్ నారాయణ, డీవైపీఎం వేణు, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, ఫిబ్రవరి 4 : మందమర్రి ఏరియా కాసిపేట-2 ఇంక్లైన్ గనిలో ఉత్పత్తి పెంపునకు కృషి చేసిన ఉద్యోగులకు గని మేనేజర్ లక్ష్మీనారాయణ బహుమతులు అందించారు. గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్పత్తిని పెంపొందించేందుకు, ఉద్యోగుల్లో ఉత్సాహం నింపేందుకు షార్ట్ ఫైరర్ ముక్కెర కుమార్, కోల్ కట్టర్లు బాలాజీ, గంగయ్య, రాజేశ్, రమేశ్, ముద్రసాని రాజ్ కుమార్, బీ రాజ్ కుమార్, ట్రామర్ ప్రభాకర్, హాలేజ్ ఆపరేటర్ సురేశ్, పీ రమేశ్, సపోర్ట్‌మన్ సుధాకర్, టబ్ పుషర్ రవీందర్, ఫిట్టర్ సందీప్, ఎలక్ట్రీషియన్ ప్రభాకర్‌ను గుర్తించి, గని మేనేజర్ గొడిశెల లక్ష్మీనారాయణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతులు పంట మార్చిడి చేయాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి కల్పన

కాసిపేట, ఫిబ్రవరి 4 : రైతులు పంట మార్పిడి చేయాలని మంచిర్యాల జిల్లా వ్యవసాయాధికారి కల్పన సూచించారు. కాసిపేట మండలం ముత్యం పల్లి రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా వీక్షించారు. అడవి పందుల వల్ల కలిగే నష్టాలు, నివారణ చర్యలపై వీడియో ప్రదర్శన, అడవి పందులను నివారించేందుకు సోలార్, జీవ కంచెల ఏర్పాటు, ఇతర పద్ధతులపై అవగాహన కల్పించారు. మిరప పంటలో చీడ పీడలపై వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చలను రైతులతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సీహెచ్ ప్రభాకర్, ఏఈవో రమ్య, రైతులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు

కన్నెపల్లి, ఫిబ్రవరి 4 : కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా భీమిని మండలం కేస్లాపూర్ గ్రామంలో తాండూర్ సీఐ కుమారస్వామి, భీమిని ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలోని యువకులకు వాలీబాల్ కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, యువకులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 4 : శ్రీరాంపూర్ ఏరియా కృష్ణాకాలనీలో కార్మిక కుటుంబాలు ఏర్పాటు చేసుకున్న 7 సీసీ కెమెరాలను సీఐ వేణుచందర్ ప్రారంభించి, పరిశీలించారు. అన్ని కాలనీల్లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్ఐ సంతోష్, పోలీసులు పాల్గొన్నారు.

హాజీపూర్, ఫిబ్రవరి 4 : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులుడు రాజేశ్ మాదిగ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. మండలంలోని మాదిగ కులస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**

MOHAMMED ABDUL KHALEEQ ALIAS MAJID (Old name) S/o. MOHAMMED ABDUL SATTAR R/o. H.No. 1-6-398, Shanthinagar, Adilabad is hereby change my name as **"MOHAMMED ABDUL KHALIQUE"** (New Name) as per all identification proofs, holding Passport No. J8364017, Dt. 10.10.2011 to 09.10.2021 issued at Hyderabad, Hence Declared.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

# మున్సిపాలిటీల అభివృద్ధిపై దృష్టి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

మందమర్రి : ప్రభుత్వ దవాఖాన పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మందమర్రి, ఫిబ్రవరి 4 : జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెడుతున్నామని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మందమర్రి మున్సిపాలిటీలో మంగళవారం ఆయన ఆకస్మికంగా పర్యటించారు. మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులు, మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల వివరాలు పరిశీలించారు. మున్సిపాలిటీల్లో తాగునీరు, పారిశుధ్యం, అంతర్గత రోడ్లు, మురుగు కాలువల నిర్వహణ తదితర పనులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రత్యేకాధికారులు తమ పరిధిలో పనులను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వేసవి సమీపిస్తున్నందున ఇంటింటికీ నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు కార్యాచరణ రూపొందించాలన్నారు. అనంతరం మందమర్రి పాతబస్టాండ్ ఏరియాలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, డీఈ సుమతి, ఆర్ఐ కృష్ణప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, మండల వైద్యాధికారి రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఇంటి పన్ను వంద శాతం వసూలు చేయాలి..

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 4 : ఇంటి పన్ను, ట్రేడ్ లైసెన్స్‌లు వంద శాతం వసూలు చేయాలని కలెక్టర్, క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని ఆకస్మికంగా సందర్శించారు. వివిధ విభాగాల పనులను గురించి కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పారిశుధ్య పనులను మెరుగుపర్చాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ నర్సరీని సందర్శించి, మొక్కల పెంపకం సకాలంలో పూర్తిచేయాలన్నారు. డంప్ యార్డును పరిశీలించి, బయో మైనింగ్ నిర్మాణం త్వరగా చేపట్టాలని సూచించారు. అమృత్ 2.0 (అటల్ మిషన్ ఫర్ రెడ్యూవనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్)కు సంబంధించిన నిర్మాణం (ఎస్ఆర్కే పాఠశాల ముందు, అమ్మగార్డెన్ వెనుక ప్రాంతంలో) చేపట్టిన వాటర్ ట్యాంకుల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ జీ రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు

మాట్లాడుతున్న డీసీపీ భాస్కర్

చెన్నూర్ రూరల్, ఫిబ్రవరి 4 : విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ఉన్నత శిఖరాలకు ఎదగాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ సూచించారు. 'పోలీసులు మీ కోసం'లో భాగంగా చెన్నూర్ పట్టణంలో పదోతరగతి, ఇంటర్ విద్యార్థులకు మంగళవారం ఒత్తిడి వద్దు-ప్రాణం ముద్దు అనే అంశంపై అవగాహన కల్పించారు. చిన్న చిన్న విషయాలకు, ఆవేదనలకు గురికావద్దని సూచించారు. సోషల్ మీడియాకు బానిస కావద్దని, ఆన్‌లైన్ మోసాల వైపు అడుగులు వేయకుండ క్రమశిక్షణ, పట్టుదల, సామార్థ్యంతో పనులు చేసుకోవాలన్నారు. అనంతరం 250 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను డీసీపీ భాస్కర్ పంపిణీ చేశారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ రవీందర్, ఎస్ఐ సుబ్బారావు, ఎంఈవో రాధాకృష్ణ మూర్తి పాల్గొన్నారు.

## రక్షణ కిట్లతో గీత కార్మికులకు మేలు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

దండేపల్లి, ఫిబ్రవరి 4 : కాటమయ్య రక్షణ కిట్లతో గీత కార్మికులకు ఎంతో మేలు కలుగుతుందని మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్ అన్నారు. ప్రభుత్వం గీత కార్మికులకు అందిస్తున్న కాటమయ్య రక్షణ కిట్లపై మండలంలోని నర్సాపూర్‌లో నంబాల, నాగసముద్రం, నర్సాపూర్, కన్నెపల్లి గీత కార్మికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కాటమయ్య రక్షణ కిట్ల రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేశం అధ్వర్యంలో కార్మికులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి అజ్మీరా పురుషోత్తం నాయక్, అబ్కారీ సీఐ సమ్మయ్య, ఎస్ఐ మౌనిక, గౌడ సంఘం మండలాధ్యక్షుడు బండి రవి గౌడ్, వివిధ గ్రామాల గీత కార్మికులు పాల్గొన్నారు.

## మహిళ లకు చట్టాలపై అవగాహన

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 4: కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. మంగళవారం కాగజ్‌నగర్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం ప్రతినిధులు రమాదేవి, సునీత మాట్లాడుతూ, మహిళలపై హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైంకు ఎవరైనా గురైతే వెంటనే షీటీంను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనూరాధ, పాఠశాల సిబ్బంది షీ టీం ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 'విద్యాభారతి' సిల్వర్ జూబ్లీ వేడుకలు

విద్యాభారతి విద్యా సంస్థల అధిపతి ఆగమరావును సన్మానిస్తున్న అతిథులు

తాండూర్, ఫిబ్రవరి 4 : విద్యాభారతి పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను సోమవారం రాత్రి సురభి గోదాక్షేత్ర గార్డెన్స్‌లో యాజమాన్యం వైభవంగా నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధిపతి సురభి ఆగమరావు మాట్లాడుతూ.. సింగరేణి ప్రాంతంలో చదువుకోవాలంటే చాలా ఇబ్బందులు ఉండేవన్నారు. ఇక్కడి పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకే ఈ పాఠశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి తమపై ఎనలేని నమ్మకాన్ని ఉంచి వెన్నంటి నడిచిన తల్లిదండ్రులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులతో పాటు, తమతో కలిసి ప్రయాణం చేసిన టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌నకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్ సురభి శరత్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యాభారతి అనే ఓ చిన్న మొక్కను తమ నాన్న సురభి ఆగమరావు నాటారని, ఇప్పుడు తాండూర్‌లో ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్‌గా జాతీయస్థాయి ప్రమాణాలతో మహావృక్షంగా అవతరించిందని పేర్కొన్నారు. తమ విద్యా సంస్థల నీడలో ఇప్పుడు వేలాది మంది అత్యున్నత విద్యనభ్యసిస్తూ.. బంగారు భవితకు బాటలు వేసుకున్నారన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా రకరకాల వేడుకలను జరుపుతూ, అందులో విద్యార్థులను భాగస్వాములను చేసి, వారి పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్, స్టేజ్ పెర్ఫార్మెన్స్ పెంపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, ఎమ్మెల్యే కోదండరాం, బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్, స్థానిక నాయకులు, అధికారులు అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తూ చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. దాదాపు పదిహేను రోజులుగా నిర్వహిస్తున్న ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలు సోమవారంతో ముగిశాయి.

## ఉపకార వేతనాల దరఖాస్తు గడువు పెంపు

మంచిర్యాల (ఏసీసీ), ఫిబ్రవరి 4 : ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తు గడువును మార్చి 31వ తేదీ వరకు పొడిగించినట్లు మంచిర్యాల జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమాధికారి నీరటి రాజేశ్వరి మంగళవారం ప్రకటనలో తెలిపారు. మైనార్టీ విద్యార్థులు ఈ-పాస్ ద్వారా, అర్హత గలవారు రెన్యువల్/నూతన దరఖాస్తులను చేసుకోవాలని సూచించారు.

## లింగనిర్ధారణ పరీక్షలు నేరం

అవగాహన కల్పిస్తున్న సమన్వయకర్త సౌజన్య

కోటపల్లి, ఫిబ్రవరి 4 : లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని, ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తప్పవని మహిళా సాధికారత కేంద్రం మంచిర్యాల జిల్లా సమన్వయకర్త జీ సౌజన్య హెచ్చరించారు. బేటీ బచావో-బేటీ పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో గుర్తించబడిన గర్భిణులపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, ఏమైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. అనంతరం జండర్ స్పెషలిస్ట్ విజయ మాట్లాడారు. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ అరుణ శ్రీ, సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

వాలీబాల్ కోర్టు ప్రారంభిస్తున్న అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ గోపీ

బెల్లంపల్లి, ఫిబ్రవరి 4 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, రైల్వే ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ గోపీ అన్నారు. బెల్లంపల్లి రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో సోమవారం రాత్రి వాలీబాల్, షిటిల్ కోర్డులు, ఫ్లడ్‌లైట్లను ఏడీఎస్ టీ వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ఈఎం రతన్ మాలోత్‌తో కలిసి ప్రారంభించారు. బెల్లంపల్లి రైల్వే శాఖ పరిధిలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషిచేస్తామన్నారు. ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శి ఒద్ది రమేశ్, అసిస్టెంట్ కార్యదర్శి సాల్మన్, రైల్వే మజ్దూర్ యూనియన్ చైర్మన్ నాగరాజు, కార్యదర్శి జీ సాంబశివుడు పాల్గొన్నారు.

## సింగరేణి మారుపేర్ల డిపెండెంట్ల ధర్నా

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 4 : అన్ని కార్మిక సంఘాలతో ఆర్ఎల్‌సీ వద్ద యాజమాన్యం మారుపేర్ల సవరణ చేస్తామని ఒప్పందం చేసుకున్నదని, వెంటనే సవరణ చేయాలని సింగరేణి మారుపేర్ల డిపెండెంట్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టారు. గోలేటి నుంచి సింగరేణి వ్యాప్తంగా పాదయాత్ర చేస్తూ, శ్రీరాంపూర్ చేరుకున్నారు. వారికి మద్దతుగా సీఐటీయూ శ్రీరాంపూర్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ మద్దతు తెలిపారు. వెంటనే యాజమాన్యం స్పందించి సింగరేణిలో మారుపేర్లు వెంటనే సవరించి, వారి పిల్లలకు డిపెండెంట్ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఏరియా కోశాధికారి కస్తూరి చంద్రశేఖర్, నాయకులు వెంగళ శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, ఎస్ శ్రీనివాస్, నవీన శైల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

దహెగాం, ఫిబ్రవరి 4: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని డీఆర్డీవో దత్తారావు అన్నారు. వీఏవోలు, పంచాయతీ కార్యదర్శులకు మాతా శిశు మరణాలను అరికట్టే అంశంపై అవగాహన నిర్వహించారు. గర్భిణులు మంచి పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహాన్ని గర్భిణులు తీసుకోవాలని పేర్కొన్నారు. వీఏవో సంఘాల సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో గర్భిణులు, బాలింతలకు అవగాహన కలిపించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో రామకృష్ణ, ఏపీఎంలు చంద్రశేఖర్, మోహన్‌లాల్, సీసీ నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

భీమారం, ఫిబ్రవరి 4 : తమ భూమిని స్వాధీనం చేసుకునేందుకు సహకరిస్తున్న భీమారం ఎస్ఐపై చర్యలు తీసుకొని, న్యాయం చేయాలని బాధితులు రేషవేణి రాజం, రేషవేణి లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. భీమారం మండల కేంద్రంలో మంగళవారం వారు మాట్లాడారు. భీమారం శివారు ప్రాంతంలోని సర్వే నంబర్ 651లో 28 గుంటల భూమిపై మెండె రాజంతో తమకు వివాదం ఉందని తెలిపారు. ఆయన వద్ద జలంపల్లి భాను 57 గజాల భూమిని కొనుగోలు చేసిందని, దీనిపై చెన్నూర్ న్యాయస్థానంలో పేషీలు నడుస్తున్నాయన్నారు. ఈ నెల 22న పేషీ కూడా ఉందని, కానీ భీమారం ఎస్ఐ కే శ్వేత బలవంతంగా తమ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు మెండె రాజంకు సహకరిస్తున్నారని ఆరోపించారు. తమపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేయాలనే ప్రయత్నాలు నడుస్తున్నాయవాపోయారు. భయాందోళనకు గురిచేస్తున్నారని, సివిల్ వివాదంలో జోక్యం చేసుకొని ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. జైపూర్ ఏసీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై ఏసీపీని వివరణ కోరగా తమకు ఫిర్యాదు అందలేదని తెలిపారు. భీమారం ఎస్ఐ శ్వేతను వివరణ కోరగా, సంబంధిత పత్రాలు తెచ్చుకోవాలని వారికి చెప్పిట్లు తెలిపారు. కానీ, బాధితులు రాలేదని, పత్రాలు పరిశీలిస్తేనే విషయం తెలిసేది అని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

మందమర్రి, ఫిబ్రవరి 4 : నాలుగు వరుసల జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు పోలీసులు, ఎన్‌హెచ్ఏఐ అధికారులు చర్యలు చేపట్టారు. మందమర్రి సీఐ శశీధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ ఎన్‌హెచ్ ఏఐ అధికారులతో మంగళవారం సమీక్షించారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను గుర్తించడంతో పాటు, కారణాలపై చర్యలు చేపట్టారు. పట్టణంలోని యాపల్ ఏరియాలో నాలుగు వరుసల జాతీయ రహదారిని ప్రజలు దాటకుండా వేసిన రైలింగ్స్‌లో గ్యాపులు ఉండడం వల్ల రోడ్డు దాటుతున్న క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించారు. దానిని పూర్తిగా మూసివేశారు.

## నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

నర్సరీ పరిశీలిస్తున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 4: నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని, డిమాండ్‌కు తగ్గట్టు మొక్కలు పెంచాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం సూచించారు. కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. నర్సరీ నిర్వహణ రిజిస్టర్లను పరిశీలించి సూచనలు చేశారు. అదనపు కార్యక్రమాల అధికారి ఇందనపల్లి బుచ్చన్న, సాంకేతిక సహాయకురాలు రమాదేవి, క్షేత్ర సహాయకులు సుంకరి సుధాకర్, వాచర్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 4 : ప్రతి ఒక్కరూ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని శ్రీరాంపూర్ జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ సూచించారు. సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో మంగళవారం సీసీసీ టౌన్‌షిప్‌లోని ఆఫీసర్స్ క్లబ్‌లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. నివారణ చర్యలపై కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జీఎం సూర్యనారాయణ, సేవా అధ్యక్షురాలు మాలతి అధికారులతో కలిసి ఆరోగ్య సూత్రాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. జనరల్ సర్జన్ వీ శ్రీకాంత్, గైనకాలజిస్ట్ జీ హరిత, డాక్టర్ లోకనాథ్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యాధులపై అవగాహన కల్పించారు. డీవైసీఎంవో డాక్టర్ రమేశ్‌బాబు, ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, ఏఐటీయుసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, ఇన్‌చార్జి డీజీఎం రాజేశ్వర్, డీవైసీఎంవో డాక్టర్ ప్రసన్న కుమార్, సీనియర్ పీవో కాంతారావు, సేవా కార్యదర్శి కొట్టె జ్యోతి, పిట్ కార్యదర్శి విజయలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పంటలను డిజిటల్‌గా నమోదు చేసుకోవాలి

పంటల డిజిటల్ సర్వే పరిశీలిస్తున్న ఏవో రామకృష్ణ

దహెగాం, ఫిబ్రవరి 4: రైతులు యాసంగి పంటల వివరాలను డిజిటల్‌గా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. ఏఈవోలు మండలంలో చేపట్టిన యాసంగి పంటల డిజిటల్ సర్వేను మంగళవారం ఆయన పరిశీలించారు. పంటల వద్దకు వెళ్లి సర్వే నంబర్ల వారీగా పంటల వివరాలు నమోదు చేయాలని సూచించారు. రైతులు కూడా వారు సాగు చేసిన పంటల వివరాలు నమోదు చేయించాలని సూచించారు. ఏఈవో వంశీ పాల్గొన్నారు.

## గుండెపోటుతో జన్నారం-2 ఎస్ఐ మృతి

తానాజీనాయక్(ఫైల్)

జన్నారం, ఫిబ్రవరి 4 : జన్నారం-2 ఎస్ఐ రాథోడ్ తానాజీ నాయక్ (60) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. తెలిసిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఎందా గ్రామానికి చెందిన తానాజీ నాయక్ జన్నారం-2 ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. పోలీస్ స్టేషన్ క్వార్టర్స్‌లో నివాసముంటున్న ఆయన, రాత్రి 2 గంటలకు చాతిలో నొప్పి వస్తున్నదని హోంగార్డు బ్రహ్మంకు ఫోన్ చేసి చెప్పాడు. ఎస్ఐ రాజవర్ధన్ సూచన మేరకు ఏఎస్ఐతో కలసి ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతుండగానే అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి, మృతిచెందాడు. మృతదేహాన్ని సొంత గ్రామం ఉట్నూర్ మండలం ఎందా గ్రామానికి తరలించారు. కుటుంబసభ్యులు, పోలీసులు, బంధువులు కన్నీరుమునీనరుగా విలపించారు.

## ముగ్గురిపై అట్రాసిటీ కేసు

దహెగాం, ఫిబ్రవరి 4: మండలంలోని బోర్లకుంట గ్రామానికి చెందిన లొనారె సత్యనారాయణ, అతని కొడుకులు లొనారె సాయి, ప్రసాద్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కందూరి రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, పాత కక్షలతో అదే గ్రామానికి చెందిన డోంగ్రె తిరుపతిపై ఈనెల 2న సాయంత్రం కులంపేరుతో దూషిస్తూ గొడ్డలి కామతో దాడి చేశారు. దీంతో తిరుపతికి తల, శరీరంపై గాయాలయ్యాయని పేర్కొన్నారు. గొడవ జరిగే సమయంలో వారించడానికి తిరుపతి భార్య హేమలత వెళ్లగా ఆమెపై కూడా దాడి చేశారు. కాగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## చైల్డ్ వెల్ఫేర్ కేర్‌కు తరలింపు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 4 : కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో అనుమానిత వేటగాళ్లను సోమవారం అదుపులో తీసుకున్న విషయం తెలిసిందే. మధ్యప్రదేశ్‌లోని దామోహ జిల్లాకు చెందిన కొంతమంది సోమవారం బల్లార్షాలో రైలు ఎక్కి వరంగల్ వెళ్తున్నారు. జైపూర్ నుంచి చెన్నై వెళ్లే రైలులో పక్కా సమాచారం మేరకు పోలీసులు, ఆర్పీఎఫ్, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా సోదాలు నిర్వహించి, అనుమానిత వేటాగాళ్లను పట్టుకొని అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు. 8 మంది మహిళలు, 8 మంది పురుషులు, 16 మంది పిల్లలున్నారు. విచారణ జరుగుతుందని, అప్పటివరకు పిల్లలు, మహిళలను చైల్డ్ లైఫ్ కేర్ ఆసి